## రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్న డిపిఓ సునంద

**"వారంలోగా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తానన్న డిపిఓ సునంద "**



యాదగిరిగుట్ట, మార్చి 25 ( ప్రజా కలం ప్రతినిధి)

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులను డిపిఓ సునంద స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన డిపిఓ ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీ పనుల పూర్తిస్థాయి పరిశీలన కోసం రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల కోసం, అభివృద్ధి పనులు చేపట్టగా సుమారు 10 లక్షల రూపాయల బిల్లులు బకాయి ఉన్నాయని, ఈనెల 13వ, తేదీన జిల్లా కలెక్టర్ కు తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ ఫిర్యాదు చేసి, విచారణ చేసి న్యాయం చేయాలని లిఖితపూర్వకంగా కోరగా, కలెక్టర్ ఆదేశాల మేరకు విచారించి ఎందుకు వచ్చినట్లు డిపిఓ చెప్పారు. బి. వి. పి., రైతు వేదిక వరకు రోడ్డు చదును చేసి మొరం పోసినట్లు, మొక్కల పెంపకం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని అందించిన బిల్లు, ఇతర అభివృద్ధి పనుల డబ్బులు బకాయి ఉన్నట్లు ఫిర్యాదులో గాడిపల్లి శ్రవణ్ పేర్కొన్నట్లు డిపిఓ చెప్పారు. వారంలోగా పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు సమర్పించి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని సునంద తెలిపారు. ఈ విషయంపై తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ బుధవారం విచారణకు వస్తానని డిపిఓ తెలిపి మంగళవారం తాను అందుబాటులో లేని సమయంలో విచారణకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చలివేంద్రాన్ని డిపివో పరిశీలించి సంతృప్తి చెందారు. బాటసారిలకు, గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన చల్లని నీటిని అందించడం అభినందనీయమని కితాబిచ్చారు. ఈ సందర్భంగా డిపిఓ సునంద మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు పలు గ్రామాల్లో 15 రైతుల బోర్లను అద్దెకు తీసుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మరికొన్ని గ్రామాల్లో కూడా అద్దె బోర్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో రైతు బోరును అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 30 గ్రామాలలో గ్రామపంచాయతీలలో సెక్రటరీల పోస్టులు ఖాళీ ఉన్నట్లు డిపిఓ సునంద తెలిపారు. గ్రామంలో ప్రజల గ్రామ సమస్యల పరిష్కారం కోసం సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న విషయం నిజమేనని, ఇట్టి విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వెళ్లినట్లు, త్వరలోనే సమస్య పరిష్కారం కానున్నట్లు తెలిపారు. డిపిఓ సునంద వెంట డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్, కారోబార్ రాజు తదితరులు ఉన్నారు.

## శామీర్ పేట శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు

శామీర్ పేట / మార్చి 25 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి



ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరపున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా మల్కాజ్గిరి కి చెందిన జాలిగామ భాస్కర్ గౌడ్ –సంతోషి కుమారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు కుమారుడు ధనుష్ గౌడ్, కూతురు సంజనలు, అలాగే ఘట్కేసర్ కు చెందిన మల్లికార్జున్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారిని శాంతి నిర్మల.

యాదగిరిగుట్ట, మార్చి 25 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజపేట మండలంలోని పైలట్ గ్రామమైన బూరుగుపల్లి లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను మంగళవారం రాజపేట మండల ప్రత్యేక అధికారిని శాంతినిర్మల పరిశీలించారు. లబ్ధిదారులతో, మేస్త్రీలతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఇంటి నిర్మాణం త్వరలోనే పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారిని వెంట ఎంపీడీవో కూతల నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.



## ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీర్తన మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 24 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజపేట మండల కేంద్రంలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, పెద్ది సంతోష్ కుమార్, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్, కూనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు.





## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

శామీర్ పేట / మార్చి 25 ( ప్రజా కలం ప్రతినిధి ) :

రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రం శామీర్ పేటలో ముస్లీం సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో జామ మసీదులో ఇఫ్తార్ విందును మంగళవారం ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డిలు హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## తాటిచెట్టి పైనుండి పడ్డ కిష్టయ్య బేగంపేటలో తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

యాదగిరిగుట్ట, మార్చి 25 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు ప్యాట కిష్టయ్య మంగళవారం సాయంత్రం తాటిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎప్పటిలాగే కళ్ళు గీసేందుకు చెట్టు ఎక్కిన కిష్టయ్య ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. చికిత్స కోసం రాజపేట ఆసుపత్రికి తరలించగా భువనగిరి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు చెప్పారు. పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు పేట కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.




## యాదాద్రిలో వైభవంగా లక్ష పుష్పార్చన పూజలు

**'యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహుడి సన్నిధిలో ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్షపుష్పార్చన పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి**

**'విశేష పూజాపర్వాలు పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో ఘనంగా నిర్వహించారు**

యాదగిరిగుట్ట, మార్చి 25 ( ప్రజా కలం ప్రతినిధి )

యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహుడి సన్నిధిలో ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్షపుష్పార్చన పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. విశేష పూజాపర్వాలు పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో దివ్యమనోహరంగా అలంకరించి ఆచార్యులు ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దారు. అర్చక బృందం, వేదపండితులు స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో వివిధ రకాల పూలతో లక్షపుష్పార్చన పూజలు సంప్రదాయరీతిలో వైభవంగా నిర్వహించారు. పాంచ రాత్రాగమశాస్త్ర ప్రకారం సుమారు గంటకుపైగా లక్షపుష్పార్చన పూజ పర్వాలు కొనసాగాయి. విశేష వేడుకలను యాదాద్రి అర్చక బృందం నిర్వహించగా సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

వలిగొండ మార్చి 25 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ అల్లుడు మల్కాజ్ గిరి గౌతమ్ నగర్ డివిజన్ ఇందిరా నెహ్రూ నగర్ లో బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్,నాగమణి దంపతుల కుమారుడు చత్రపతి శివాజీ గౌడ్,రజని వివాహం సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రాజ్,తుమట్ల వెంకటేష్ యాదవ్,ప్రవీణ్,రామ్ చందర్, నాగరాజ్,మణిదాస్,శంకర్, శ్రీనివాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణలో ఎన్డీయే... ఎంట్రీ...

హైదరాబాద్ : పాత నినాదాన్ని తెరపైకి తీసుకొస్తున్నారా? మళ్లీ చంద్రబాబు పేరు ప్రస్తావించడం దేనికి సంకేతం? తెలంగాణలో ఎన్డీఏ కూటమి బలపడుతుందని ఆయన భావిస్తున్నారా? ఏపీలో చంద్రబాబు గెలుపునకు కూటమి కారణమని ఆయన ఎందుకు అన్నారు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏదైనా వ్యూహం లేకుండా కెసిఆర్ అలా మాట్లాడరు. పైగా తెలంగాణలో చంద్రబాబు రాజకీయం చేయడం లేదు. అటువంటి చంద్రబాబు ప్రస్తావన కెసిఆర్ తీసుకొచ్చారంటే తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం మాత్రం ఉంది. తాను ఒంటరిగా అధికారంలోకి వస్తానని చెప్పారు. అదే సమయంలో చంద్రబాబు కూటమి కట్టడం ద్వారా అధికారంలోకి వచ్చారని చెప్పారు. దీని వెనకే అసలు అనుమానం కలుగుతోంది.కెసిఆర్ పదేపదే చంద్రబాబు ప్రస్తావన ఎందుకు తీసుకొస్తున్నారు అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. తెలంగాణలో చంద్రబాబు రాజకీయాలు చేయడం లేదు. కనీసం తన పార్టీ అధ్యక్షుడిని కూడా నియమించలేదు. మరి ఎందుకు కేసీఆర్ చంద్రబాబు జపం చేస్తున్నారు? ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న కూడా ఇదే. అయితే కెసిఆర్ లో ఒక భయం కనిపిస్తోంది. తెలంగాణలోనూ ఎన్డీఏ యాక్టివ్ అవుతుందన్న ఆందోళన ఆయనలో ఉంది. ఏపీలో కూటమి ప్రస్తావన తీసుకొచ్చారు అంటే.. రేపు తెలంగాణలో అదే కూటమి వస్తే తన పరిస్థితి ఏంటనేది ఆయన ఆందోళనగా తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పడుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఈ కూటమిలోకి కెసిఆర్ ఎంట్రీ ఉండదు. దానికి కారణం చంద్రబాబు. అందుకే ఆయన ఒక గట్టు కట్టుకుంటున్నారు. ముందుగానే కారణాలను అన్వేషిస్తున్నారు.

## కటకటాల పాలైన సూడో పోలీస్లు,

# డబ్బులు కాజేసేందుకు విఫలయత్నం

## ఐదు లక్షల నగదు స్వాధీనం, అడ్డంగా బుక్ అయిన ఇద్దరు దుండగులు



**కంటోన్మెంట్: మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):** సూడో పోలీస్ కేసును బోయిన్ పల్లి పోలీసులు 30 గంటల్లో చేధించారు. ఫిర్యాదు దారుడే అసలు నిందితుడు అని తేలడంతో పాటు దాచిపెట్టిన రూ 5 లక్షలను స్వాధీనం చేసుకొని, అతనితో పాటు అతడి ఫ్రెండ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి,బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణ రెడ్డి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సర్దార్ నాయక్, డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ తుల్జారామ్ తో కలిసి ఈ కేసుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాట్లాడుతూ గ్లోబల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న అరుణ్ కుమార్ బెహెరా అనే ఉద్యోగి కంపెనీ డబ్బును కాజేయాలని నిర్ణయించుకొని, ఒక ప్లాన్ వేసుకున్నాడు. మరో బ్రాంచీలో డబ్బులు డెలివరీ ఇవ్వడానికి బైక్ పై వెళుతుండగా పోలీసులు తన బైక్ ను ఆపి, తనిఖీ చేసి, రూ.5లక్షలు ఉన్న బ్యాగ్ ను తీసుకెళ్ళినట్లు కట్టు కథ అల్లిన అరుణ్ కుమార్ బెహెరా బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దీంతో రోడ్డుపై వాహనాన్ని తనిఖీ చేసింది సుడో పోలీసులు కావచ్చని అనుమానించిన పోలీసులు ఈకేసును ఒక ఛాలెంజ్ గా తీసుకొని లోతుగా దర్యాప్తు జరిపారు. సంఘటన జరిగినట్లుగా నిందితుడు చెప్పిన ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా, అందులో పోలీసుల తనిఖీల ఆనవాళ్ళు లభించలేదు. దాంతో అరుణ్ కుమార్ బెహెరా మొబైల్ ను పరిశీలించిన పోలీసులు ఘటన కు ముందు అతడి మిత్రుడు సమరేంద్రతో మాట్లాడినట్లు గుర్తించారు. అనంతరం సమరేంద్ర ఇంటికి వెళ్ళి తనిఖీ చేయగా రూ ఐదు లక్షలు లభ్యమయ్యాయి. దీంతో సూత్రదారి అరుణ్ కుమార్ బెహెరా తో పాటు డబ్బులు తీసుకున్న సమరేంద్ర దాస్ ను అరెస్ట్ చేసి రూ ఐదు లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుంది

### కార్పోటర్ వై ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి,మార్చ్25, (ప్రజాకలం ప్రతినిధి)

పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సర్వసభ్య సమావేశం ఆనంద్ బాగ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ సవరించిన నూతన ఓటర్ లిస్ట్ ప్రకారం బూతు వారీగా ఓటర్లను గుర్తించి పనిని చేపట్టాలని తెలిపారు అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు సహకారంతో డివిజన్ లో అభివృద్ధి సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలవుతున్నాయని పార్టీ కార్యకర్తలకి తను ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని చెప్పారు.డివిజన్ లో ఏ సమస్య కూడా లేకుండా చూసుకుంటున్నానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ కార్యకర్తలు ప్రజలకి తెలిసే విధంగా నడుచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బి కే శ్రీనివాస్, అశోక్ రెడ్డి,యాదగిరి,ఉమేష్ సింగ్,సత్యమూర్తి,వెంకటేష్, బ్రహ్మయ్య,రామకృష్ణ,శ్రీనివాస్,అరుణ్,రోజా,పద్మ,లక్ష్మి, కవిత,మోయిన్,సోమయ్య, హరికిషన్,బాబు, సత్యనారాయణ,సంపత్, నవీన్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## మోటివేషన్ ట్రైనర్ గా దీపిక సర్టిఫికెట్ అందజేసిన గంప నాగేశ్వరరావు

**కంటోన్మెంట్ మార్చి 25 ప్రజా కలం ప్రతినిధి:** మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని గద్దమీద దీపిక రాము అన్నారు.ఇంపాక్ట్ ఫౌండర్, ప్రముఖ మోటివేటర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మార్చ్ 22,23 తేదిల్లో మోటివేషనల్ స్పీకర్స్ ట్రైనింగ్ ను సికింద్రాబాద్ లోని ఓ ప్రయివేట్ హోటల్ లో నిర్వహించగా వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన దీపిక మొదటి బహుమతి పొందినట్లు తెలిపారు. మరోవైపు ఇంపాక్ట్ వనపర్తి జిల్లా క్లబ్ ఇన్చార్జిగా నియమిస్తూ ధ్రువపత్రాలను అందించారు. ఇంపాక్ట్ ప్రెసిడెంట్ రామచంద్రుడు, వైస్ ప్రెసిడెంట్ మాధవి, ప్రముఖ సినిమా ఆర్టిస్ట్ ప్రదీప్ కుమార్ ల చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలో నెలకొన్న, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళలపై అత్యాచారాలు, ఇవి టీజింగ్, డ్రగ్స్, తదితర అభివృద్ధి నిరోధక అంశాలపై అవగాహన కల్పించి, ప్రజల్ని చైతన్యవంతం చేస్తానని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు విద్యార్థులు, యువకులే అని అలాంటి వారి జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవడంలో ఇబ్బందులు పడుతుంటారని, వాళ్లలోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మోటివేషన్ క్లాస్ లు ఎంతో దోహద పడుతాయన్నారు. ఈ అవార్డుకి ఎంపిక చేసిన ఇంపాక్ట్ సభ్యులందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా రానున్న కాలంలో జిల్లాలో ఇంపాక్ట్ క్లబ్ ఏర్పాటు చేయనున్నట్లు ఉన్నట్లు వెల్లడించారు. సమాజ సేవ చేయాలనుకున్న ప్రతి ఒక్కరు ఈ క్లబ్ లో జాయిన్ కావచ్చు అని, భవిష్యత్తులో గొప్ప ఉపన్యాసకు లుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగము చేసుకోవాలని సూచించారు.ఇంపాక్ట్ ట్రైనర్ గా ఎంపికైన దీపికను కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాణావత్ సాయిలాల్ నాయక్ ని సన్మానించిన కడ్తాల్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ

**కడ్తాల్, మార్చి 25 ప్రజా కలం ప్రతినిధి:** కడ్తాల్ మండల కేంద్రంలో గోవిందాయ పల్లి తాండ గ్రామపంచాయతీకి చెందిన బాణావత్ సాయిలాల్ నాయక్ గారికి బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మైసిగండి మైసమ్మ ఆలయంలో దర్శనం చేసుకున్న తర్వాత కడ్తాల్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సాయిలాల్ నాయక్ ని సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కడ్తాల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దోనాదుల మహేష్ బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్యానాయక్ మాజీ అధ్యక్షులు మన్యా నాయక్ నరేష్ గౌడ్ రాందాస్ నాయక్ వెంకటేష్ సాయిప్రభు బల్వంత్ రెడ్డి మోహన్ గౌడ్ అనిల్ చారి కార్యకర్తలు పాల్గొన్నారు.






## సఖి కేంద్రంలో మహిళలకు సమన్యాయం:లావణ్య

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సఖి కేంద్రంలో మహిళలకు సమన్యాయం జరుగుతుందని నిర్వాహకులు లావణ్య పేర్కొన్నారు. మంగళవారం సూరారం సఖి కేంద్రం 2 తరుపున వెంకట్ రమణ కాలనీ ప్రభుత్వ పాఠశాల యందు మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా సఖి టీం సభ్యులు సఖి సర్వీసెస్ గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే శారీరక వేధింపులు, వరకట్నం వేధింపులు Domestic violence issues గురించి వివరిస్తూ, ఈ సమస్యలు ఉంటే women help line 181 ని సంప్రదించాలని తెలిపారు. సఖిలో మహిళలకు న్యాయ సహాయం, మెడికల్ అండ్ షెల్టర్, కౌన్సిలింగ్ సహాయం అందుతుందన్నారు. సఖి కేంద్రం కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేసి, సఖి ఆఫీస్ లో సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల గురించి వివరించి, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్స్ ని తెలిపారు. ఈకార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, AWW కార్యకర్త శోభ, కేసు వర్కర్ లావణ్య, పారామెడికల్, అక్షయ, టీచర్స్, మహిళలు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ బడ్జెట్ 2025 -26 సమావేశాల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలకు స్థల కేటాయింపు, నిర్మాణ విషయంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా



ఆయన మాట్లాడుతూ... 2023లో కేసీఆర్ కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ స్థలం కేటాయించకపోవడంతో బహదూర్ పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఇటు డిగ్రీ విద్యార్థులకు, అటు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే హెచ్ఎండిఏ పరిధిలోని 110 ఎకరాలలోని హెచ్ఎంటి స్థలంలో ఐదు ఎకరాలను కేటాయించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్ లలో వేటినైన వినియోగించుకొని కళాశాల నిర్మాణాన్ని చేపట్టవచ్చు. ఈ కళాశాల ఏర్పాటుతోనైనా విద్యార్థులకు న్యాయం చేసిన వారమవుతాము.

## ఎంపీడీవో, కార్యదర్శి లు కుమ్మక్కై డబ్బులు డ్రా చేశారని ఆరోపణ

### డబ్బులు రికవరీ చేసి, చర్యలు తీసుకుని, తనకు ఇప్పించాలని కోరిన శ్రవణ్

**యాదగిరిగుట్ట, మార్చి 25 ( ప్రజా కలం ప్రతినిధి )**

ఎంపీడీవో నాగవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ లు కుమ్మక్కై తనకు రావలసిన 10 లక్షల రూపాయల బకాయి డబ్బులను కాజేసారని రఘునాథపురం తాజా మాజీ సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ( ఉపాధి హామీ పథకం) లో ఏర్పాటు చేయుటకు ఖర్చుపెట్టిన డబ్బులు ఎంబిల రికార్డ్ ప్రకారం బ్యాంకులో జమ కాగా తనకి డబ్బులు ఇవ్వకుండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయిన ఎం. డి. ఓ. నాగవేణి గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ వీరిద్దరూ కుమ్మక్కై బ్యాంకు నుండి సుమారు 10 లక్షల రూపాయలు డబ్బులు డ్రా చేసుకున్నారన్నారు. ఈ విషయంపై గ్రీవెన్స్ డే రోజు కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై కలెక్టర్ విచారణ అధికారిగా డిపిఓ నియమించగా విచారణ జరుపుటకు ఈనెల 26వ తేదీ బుధవారం రోజున రఘునాథపురం గ్రామపంచాయతీ వద్దకు వచ్చి విచారణ చేపడతానని చెప్పిన డిపివో ఎలాంటి సమాచారం తెలపకుండా ఒకరోజు ముందుగానే విచారణ అధికారి గ్రామపంచాయతీ వద్దకు వచ్చి తనకి ఎంపీ ఓ తో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటికే తాను ఆస్పత్రికి వెళ్లినందున విచారణకు హాజరు కాలేదని తెలియపరిచినట్లు, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఎంబి రికార్డ్ల ప్రకారం తన కి రావాల్సిన డబ్బులను ఇవ్వాలని, లేని యెడల అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఆందోళన చేస్తానని హెచ్చరించారు. అవసరమైతే నిరాహార దీక్ష చేస్తామని తెలిపినారు, రావలసిన డబ్బులను రికవరీ చేసి ఇవ్వాల్సిందిగా, డబ్బులు డ్రా చేసిన ఇద్దరు అధికారులపై వెంటనే చర్య తీసుకోవాలని సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు శ్రవణ్ చెప్పారు.

## జిల్లా నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని సన్మానించిన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు

**బాలాపూర్, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భాజపా అధ్యక్షులు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత బలపడాలని,



అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి భాజపా పూర్తిగా అంకితభావంతో పని చేస్తుందని ఈ సందర్భంగా భాజపా నేతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ "భారతీయ జనతా పార్టీ దేశంలోనే కాదు, తెలంగాణలో కూడా బలంగా ఎదుగుతున్నది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర అధ్యక్షుడు మార్గదర్శకంలో, పార్టీలోని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక కుటుంబ సభ్యుల్లా కలిసి పని చేయాలి. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం మా ప్రథమ కర్తవ్యం. భాజపా శ్రేణులు ప్రజలకు మరింత చేరువై, పార్టీ ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి. భవిష్యత్‌లో రాష్ట్రమంతా భాజపా కండువా కప్పుకునేలా పని చేయాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, మంగపతి నాయక్, జగదీశ్వర్ రాజు, మోర మహేందర్, సామ సుధాకర్ రెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, వేణుగోపాల్, సైదులు, బంగారు రాహుల్, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, జి మల్లేష్, శ్రీధర్, అంగల శ్రీనివాస్, భరత్ ముదిరాజ్, బంగారు సాహిల్, శరత్ చంద్ర, శివ కుమార్, తిరుమలేష్, శివ ప్రసాద్ తదితర భాజపా రాష్ట్ర, జిల్లా, కార్పొరేషన్ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.



## చోరైన ఫోన్లు బాధితులకు అందజేత

### దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలపై నిఘా ఉంచాలి :బాలనగర్ డిసిపి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

బాలనగర్ జోన్ పరిధిలో చోరైన ఫోన్లు బాధితులకు డిసిపి కే. సురేష్ కుమార్ అందజేశారు.దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలపై నిఘా ఉంచాలని బాలనగర్ డిసిపి పోలీసులకు సూచించారు. మంగళవారం బాలానగర్ డిసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన చివరికి గురైన 126 సెల్ ఫోన్లను సుమారు 28 లక్షల రూపాయలు విలువ చేసే సెల్ఫోన్లను బాధితులకు ఆయన అందజేశారు. కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలో 35 సెల్ ఫోన్లు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 23 బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 18 సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 14 అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో 7 బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ఫోన్లను గుర్తించినట్లు తెలిపారు. ప్రజల సొమ్మును 30 రోజుల్లో రికవరీ చేసి అందించడం జరిగింది అని తెలిపారు.

# ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రధానిగా మోదీ విఫలం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 25.

దేశంలో నెలకొన్న నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై నిరసిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు దుబ్బాక నియోజకవర్గం నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లి "సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ మాట్లాడుతూ నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉద్యోగ




కల్పనలో భాజపా ప్రభుత్వం విఫలమైందని భవిష్యత్తులో నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మోడీ నియంతృత్వ ధోరణిని వీడి ఉద్యోగ కల్పన కోసం కృషి చేయాలన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ ప్రకటించింది దాంబికమేనని ఎద్దేవా చేశారు.

విదేశీ పరిశ్రమలను రప్పించి యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించటంలో కేంద్రానికి విధానమే లేదన్నారు. మోదీ అసమర్థ నిర్ణయాలు, ఆర్థిక విధానాలతో కొత్త ఉద్యోగాలు రాలేదని, ఉన్న ఉపాధి అవకాశాలకూ ఆయన గండి కొట్టారని మండిపడ్డారు. ఒక వైపు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా, మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అందినకాడికి అమ్ముతూ లక్షల ఉద్యోగాలను రద్దు చేస్తున్నారని విమర్శించారు.




## ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించిన బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

బాలాపూర్, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):

పోలీసుల అక్రమ అరెస్టులు ఖండిస్తూ ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మంగళవారం నాడు బాలాపూర్ చౌరస్తా నందు ఆశ వర్కర్లతో కలిసి బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ల డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాలు వారితో పని చేయించుకొని వాళ్లకు సరైన వేతనాలు ఇవ్వడం లేదని ఆశా వర్కర్లు అడిగే డిమాండ్లు న్యాయమైన వని 18 వేల వేతనాలను వెంటనే వారికి ఇవ్వాలని వారికి సరైన న్యాయం జరిగే వరకు సిపిఐ పార్టీ వారికి అండగా ఉంటూ పోరాటాలు చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆయన అన్నారు. ఆశ వర్కర్ వెంటనే గవర్నమెంట్ పరిష్కారం చేసి వారికి న్యాయం చేయాలని అన్నారు. ఆశ వర్కర్లకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు.

## నౌకరి దో జంజీరే నహి అనే నినాదం తో ఢిల్లీ కేంద్రంగా నిరసన

### స్టేట్ ప్రెసిడెంట్ శివ చరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయా సాగర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ ఆద్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్

బాలాపూర్, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):

జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ బాను ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వంనికి వ్యతిరేకంగా నౌకరి దో జంజీరే నహి అనే నినాదం తో ఢిల్లీ కేంద్రంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి స్టేట్ ప్రెసిడెంట్ శివ చరణ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉ



పాధ్యక్షులు దయా సాగర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఆద్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ , మహేశ్వరం మండల ప్రెసిడెంట్ రాజు గొల్లూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీలకు దోచిపెడుతూ కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ఏకచిత్రాధిపత్యం చేయాలనే ధోరణితో వివరిస్తుంది తప్ప సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు చేస్తానన్న మాటను తుంగలో తొక్కి యువతకు ఉద్యోగాలు లేవు ఉపాధి అవకాశాలు లేవు సామాన్య నుంచి ప్రతి ఒక్కరి దగ్గర రూపాయి చిల్లర కూడా లేకుండా చేసి దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నటువంటి ఈ బీజేపీ సర్కార్ దేశాన్ని మరో 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్ళిందిఅని ఆగ్రహం వ్యక్తం చేశార. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జెనరల్ సెక్రెటరీ సందీప్ రెడ్డి ,బాలాపూర్ మండల ప్రెసిడెంట్ పార్వతి రవి కాంత్ రెడ్డి , కందుకూరు మండల ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, బాలాపూర్ మండల వైస్ ప్రెసిడెంట్ మరాఠీ నర్సింగ్ , వారితో పాటు నియోజకవర్గ క యువజన నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన వీరభద్ర స్వామి ఆలయ వార్షికోత్సవాలు

### - భారీగా హాజరైన భక్తులు, అన్నదానం ఏర్పాటు

ఎల్లారెడ్డి మార్చ్ 25 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మీసన్ పల్లి గ్రామ శివారులో కొలువుదీరిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ 23వ వార్షికోత్స వాలు మంగళవారం తో ముగిసాయి. గత రెండు రోజులపాటు



అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామివారి ఆలయ వార్షికోత్సవాలు జరిగాయి. సోమవారం వీరభద్ర, భద్రకాళి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ధ్వజరోహణము, దక్షయజ్ఞము, అగ్నిగుండము వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తిరిగి మంగళవారం వీరభద్ర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకం, పుష్పార్చన, బిల్వార్చన, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాదము, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో ఆలయ పూజారి జంగం శేఖరప్ప, గ్రామ పెద్దలు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు తగ్గించే వరకు బిజెపి పోరాటం

### మీర్ పేట మున్సిపల్ కార్యాలయం ముందు బీజేపీ రిలే నిరాహార దీక్ష మీర్ పేట బీజేపీ అధ్యక్షులు పసునూరి పసునూరి, చారి అధ్యక్షులు 2 తులసి ముఖేష్ ముదిరాజ్

బాలాపూర్, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్నులు విపరీతంగా పెంచి గృహ యజమానులను తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారని ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమిషనర్ మున్సిపల్



అడ్మినిస్ట్రేషన్ కి వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేని కారణంగా గురువారం నాడు అనగా ఈనెల 27వ తేదీ మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నాకు భారతీయ జనతా పార్టీ పిలుపు ఇస్తుందని ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు మహిళలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఇంటి టాక్సను తగ్గించేంతవరకు ఈ పోరాటం ఆగదని బిక్షపతి చారి ,తులసి ముఖేష్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ ప్రజా ప్రతినిధులు ఏ భీమ్రాజ్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, గౌరీ శంకర్, గాజుల మధు, గడ్డం జగన్,స్థూల ప్రభాకర్, సిద్ధల శ్రీనివాస్ యాదవ్, ధ్యాసని తిరుపతిరెడ్డి, శ్యాంసుందర్, సత్తయ్య,మల్లికార్జున్, సుధాకర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి అభిషేక్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,మార్చి25(ప్రజా కలం)

నియోజకవర్గ పరిధిలోని కప్పపాహడ్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ని ఆలయ కమిటీ ఘనంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం మల్రె నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తనకు రాజకీయంగా ఎంపీటీసీ (ఎంపీపీ) గా ప్రజలకు సేవ చేసేందుకు తోడ్పాటునందించిన కప్పపాహడు గ్రామ ప్రజలందరికీ వెంకటేశ్వర స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్రెడ్డి, వైస్ చైర్మన్ సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయం - గజ్వేల్ సిఐ సైదా

గజ్వేల్: 25 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని గజ్వేల్ సీఐ సైదా అన్నారు. మంగళవారం ధర్మారెడ్డిపల్లి లో అదే గ్రామానికి చెందిన ప్రగతి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ సైదా, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయం అని ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని,నిత్యం పరిసర గ్రామాల నుంచి వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు యువత చెడు అలవాట్లకు పోకుండా గ్రామభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు సూచించారు అందరూ చలివేంద్రాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇలాం టి ఎన్నో గ్రామభివృధి కీ ఉపయోగ పడు సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందికు సాగుతున్న ప్రగతి యూత్ అసోసియేషన్ వారిని అభినం దించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజు భూపాల్ గౌడ్ ని సన్మానించిన మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్

బాలాపూర్, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):

మహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పంతంగి రాజు భూపాల్ గౌడ్ ని వారి నివాసంలో కలిసి శాలువాతో



సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి,జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు మోడల బాలకృష్ణ, బీమ్ రాజ్,గౌరీ శంకర్, గాజుల మధు,గడ్డం జగన్, రజిని,కాసోజు అర్పిత, శ్యాంసుందర్ జై డి కుమార్, గోపీనాథ్,సిద్ధల శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్ సత్తయ్య,సుధాకర్,రఘు వెంకటేష్ కృష్ణ, గోలి శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,బంగారు శ్రీధర్, కార్తీక్, సాగర్ మనీష్ కుమార్,అనిల్ పాల్గొని జిల్లా అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రాజ్ బూపాల్ గౌడ్ మాట్లాడుతూ మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి నాయకులు నాకు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం అందజేత

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి మార్చి 25.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వీరానగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సిందం భక్కయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన గ్రామ బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాని పరామర్శించి, వారి కుటుంబానికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ గ్రామ నాయకులు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు స్వామి, ఉపాధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, సినియర్ నాయకులు సాకలి మహిపాల్, సాకలి బాలింగం, గట్ల మహిపాల్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కర్యక్రమంలొ బిఆర్ఎస్ కార్యకర్తలు గుర్రల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భర్త మందలించడంతో ఇంట్లోంచి వెళ్లిపోయిన మహిళ - అదృశ్యం కేసు నమోదు



ఎల్లారెడ్డి మార్చ్ 25 ప్రజా కలం ప్రతినిధి : ఎప్పుడు చూసినా నీ ఫోన్ బిజీ వస్తుందంటూ భర్త మందలించడంతో ఓ వివాహిత మహిళ ఇంట్లో నుండి వెళ్లిపోయిన సంఘటన ఎల్లారెడ్డి పట్టణంలో మంగళవారం వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా మెస్త్రీ పని చేసుకుంటూ జీవిస్తున్న ఆశీర్వాదం గత రెండు నెలల క్రితం పని మీద చెన్నై వెళ్లి అప్పుడప్పుడు ఇంటికి వస్తూ వెళ్తున్నాడు. ఈ నెల 19న ఆశీర్వాదం తన భార్య రాజేశ్వరి కి ఫోన్ చేయగా బిజీ రావడంతో ఎందుకు బిజీ వస్తుందంటూ మందలించాడు. అతను 20వ తేదిన ఇంటికి వచ్చి చూడగా తన ఇంట్లో తన భార్య కనిపించలేదు. ఇదే విషయమై ఇంటి ఓనర్ ను అడగగా ఆమె ఎక్కడికో చెప్పకుండా వెళ్ళిపోయిందని చెప్పింది. దీంతో ఆశీర్వాదం పోలీస్ స్టేషన్ లో తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:25 మార్చి ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన కుమ్మరి



బాల్ నర్సు గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాట చెక్కల నర్సింలు కుమ్మరి పోచయ్య కొట్టాల మహేష్ తదితరులు వున్నారు



# కాంగ్రెస్ విధేయుడిని కోల్పోయాం

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**ఇజ్రాయిల్ పార్థివదేహంపై పార్టీ జెండా ఉంచిన నేతలు**

**తుమ్మలూరు నివాసంలో నివాళులు అర్పించిన హస్తం శ్రేణులు**

మహేశ్వరం, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ విధేయుడు, సీనియర్ నాయకులు ఎర్రబాపు ఇజ్రాయిల్ ను కోల్పోవటం వ్యక్తిగతంగా, పార్టీకీ తీరని లోటని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుమ్మలూరు నివాసంలో ఇజ్రాయిల్ పార్థివదేహానికి



పూల మాలలు వేసి కాంగ్రెస్ జెండా ఉంచి కేఎల్ఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి ఇజ్రాయిల్ అని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని లక్ష్మారెడ్డి ప్రార్థించారు. క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం జరుగుతున్న అంతిమయాత్రలో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఇజ్రాయిల్ కు నివాళులు అర్పించిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నేతలు ఉన్నారు.

# న్యాయవాదిని కోల్పోవడం

# మాదిగ జాతికి తీరని నష్టం

**న్యాయవాది ఇజ్రాయిల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ**





మహేశ్వరం, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):

న్యాయవాదిని కోల్పోవడం మాదిగ జాతికి తీరని నష్టం అని మంద కృష్ణ మాదిగ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మాదిగ న్యాయవాది ఇజ్రాయిల్ నిన్న హత్యకు గురై మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఇజ్రాయిల్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్బంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతు ఒక మాదిగ న్యాయావధుని కోల్పోవడం మాదిగ జాతికి తీరని నష్టం జరిగిందని ఆవేధనా వ్యక్తం చేశాడు . ఈ హత్య వెనుక బలమైన కారణం వుండిచుని కుటుంబ సబ్యులు ,ప్రజాలు అనుమానిస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ధినిపై ఓకమిటీ వేసి విచారణ చేసి ధోషికి కటిన శిక్ష వేయాలని విఘ్నప్తి చేస్తున్నం డిమండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఏంఎస్పి జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబు మాదిగ , ఏంఎసపి జిల్లా కో ఇంచార్జిలు మద్దిలేటి మాదిగ,గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం ఇంఛార్జ్ బక్కని రవి మాధిగ, మండలాధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ మండలాధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, సీనియర్ నాయకులు హనుమగళ్ల చంద్రయ్య మాదిగ,సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి మాదిగ,నందిగామ నర్సింహ మాదిగ, జంగయ్య మాదిగ, స్వామి మాదిగ, జగన్ మాదిగ, ప్రవీణ్ మాదిగ, ప్రేమ్ రాజ్ మాదిగ, రాకేష్ మాదిగ ,బొర్రా రవి మాదిగ,రత్నం మాదిగ,తదితరులు పాల్గొన్నారు.




# మహేంద్ర హిల్స్ భూముల్లో కొత్త నిర్మాణాలకు చెక్

## హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలన్న బొట్టు ప్రభాకర్

కంటోన్మెంట్ మార్చ్ 25: ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్ర హిల్స్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలు నిలిపివేయాలని స్థానిక కాంగ్రెస్ నేత బొట్టు ప్రభాకర్ డిమాండ్ చేశారు. స్థానిక భూముల విషయమై హై కోర్ట్ ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. స్థానిక నేత బొట్టు ప్రభాకర్ అధికారులను కోరారు. ఇప్పటి వరకు నిర్మాణాలు ఉన్నా ఇకపై ఎటువంటి భవనాలు నిర్మించకూడదని కోర్టు వివరించినట్లు ఆయన ధ్రువపత్రాలను బయటపెట్టారు. భవిష్యత్తులో ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయరాదని అధికారులను కోరారు. మహేంద్ర హిల్స్ లోని భూ హక్కుదారులు, వారి కుటుంబీకులతో తనకు అగ్రిమెంట్ ఉందని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. అలాంటి భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదని కోర్టులో గతంలో తీర్పు తెలిపినప్పటికీ, కొందరు ఆ తీర్పు వెలబడే లోపే సొసైటీలుగా ఏర్పడి నిర్మాణాలు పూర్తి చేశారని ఆయన ఆరోపించారు. ఖాళీగా ఉన్న భూముల్లో నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని జిల్లా కలెక్టర్, ఆర్డీవో,ఎమ్మార్వో ,కంటోన్మెంట్ సిఈఓక, స్థానిక మారేడ్ పల్లి, తుకారం గేట్ పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తీర్పు ప్రకారం తనకు న్యాయం జరిగేలా ఉన్నత సమస్య అధికారులు చూడాలని,హైకోర్టు తీర్పును అమలు చేయాలని బొట్టు ప్రభాకర్ డిమాండ్ చేశారు.



# అందరికీ దేవుడు ఒక్కడే.

## మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇజజ్

కంటోన్మెంట్: మార్చ్ 25 : ప్రజా కలం ప్రతినిధి

ఉపవాసంతో ఆరోగ్యం పొందవచ్చని కూకట్ పల్లి నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇజాజ్ స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట ముస్లిం బస్తి లో కూకట్ పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపవాస దీక్ష పూర్తి చేసిన తర్వాత ముస్లిం సోదరులకు పళ్ళు ఫలహారాలతో ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం ముస్లిం పెద్దలు అందరితో కలిసి విందులో ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇజాజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లింలు నెల రోజులపాటు ఉపవాసాలు పాటించడం గొప్ప విషయం అని,దేవుడు అందరి ఒక్కడే దేవుడు అని ఇజాజ్ వెల్లడించారు. కులమతాలకు, రాజకీయాలకి అతీతంగా ఇఫ్తార్ విందులో అందరు పాల్గొంటాని స్పష్టం చేశారు. రంజాన్ సమయంలో అందరు బాగుండాలి అని ప్రార్ధన చేస్తామని, రంజాన్ మాసం పవిత్రంగా భావించే ముస్లింలు నెలరోజులు 14 గంటలు కటిక ఉపవాసం దీక్షలో ఉంటామని అని సయ్యద్ ఇజాజ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు బట్టలు పంపిణీ,దసరా బతుకమ్మ పండగ సందర్భంగా హిందువులకు బట్టల పంపిణీ చేశారని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే విధానం కొనసాగిస్తే బాగుండేది అని సయ్యద్ ఇజాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె జంగయ్య,రాజు యాదవ్,చందు యాదవ్, బుర్రి యాదగిరి, హరినాథ్,మట్టి శ్రీను, పోచయ్య, బాలరాజు, మైనారిటీ నాయకులు ఇలియాజ్ బెగ్,నదీమ్ పటేల్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.





# ఉగాదికి తెలంగాణ

# బీజేపీకి కొత్త బాస్

## ఎంపీ,ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ?










హైదరాబాద్, మార్చి 25 (ప్రజాకలం ప్రతినిధి):

తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడు బాధితులు చేపట్టేందుకు కేంద్ర బిజెపి నాయకులకు శ్రద్ధ చేస్తున్నారు. అధ్యక్షుడి ఎన్నికపై ఇప్పటికే ఉత్కంఠ నెలకొన్నది. ఎవరికి ఆ బాధ్యతలు అప్పగిస్తారు అని బిజెపి నేతల్లో చర్చగా కొనసాగుతోంది. గత కొద్ది రోజులుగా తెలంగాణ బిజెపికి కొత్త బాస్ రాబోతున్నారు అని కేంద్రం ఇప్పటికే క్లూ ఇచ్చింది. దీంతో పలువురు నాయకులు ఇప్పటికే కేంద్ర బిజెపి నేతలతో టచ్ లో ఉంటూ ఆ పదవిని దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. తెలుగువారి ఏడాది ఉగాది సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి చీఫ్ ఎంపిక చేపట్టి నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని కేంద్ర బిజెపి ఆలోచిస్తుంది. అయితే ఆ నేత ఎవరు అనేది మాత్రం సస్పెన్షన్ కొనసాగుతోంది. కేంద్ర నాయకత్వం పలువు రు నేతల అభిప్రాయాలను కూడా సేకరించినట్టు సమాచారం. తాజా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీ వెళ్లడంతో బీజేపీ నేతల్లో చర్చనీయంగా మారింది. నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియకు సంబంధించిందే అని పార్టీ వర్గాలు చేబుతున్నారు. బీజేపీ అధిష్ఠానం పలు పేర్లను పరిశీలిస్తోందని సమాచారం. కాగా కేంద్ర మంత్రి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎంపీలు అర్వింద్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాయల శంకర్ పేర్లు కేంద్ర బిజెపి నేతలు పరిగణాలకు తీసుకున్నట్లు తెలుస్తుంది. పార్టీ భవిష్యత్ దిశను నిర్ణయించే కీలక నేతను ఎంపిక చేయడం కేంద్ర బిజెపికి సవాలుగా మారింది. ఎవరు నియమితులు అవుతారోని పార్టీలో ఆసక్తిగా మారింది.

**కొత్త అధ్యక్షుడికి సవాళ్లు?**

కొత్త అధ్యక్షుడిగా ఎవరు బాధ్యతలు చేపట్టినా, వారి ముందు చాలా సవాళ్లు స్వాగతం పలుకుతాయి. పార్టీని బలోపేతం చేయడంతో పాటు, వచ్చే ఎన్నిక లను ఎదుర్కొని విజయకేతనం ఎగురవేయాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. అందుకు సంబంధించి వ్యూహాన్ని రచించాల్సిన అవసరం ఉంటుంది.

**ఎంపీలు? ఎమ్మెల్యే?**

పార్టీ అధ్యక్షుడు రేసులో ఇప్పటికే పలువురు ఎంపీలు బరిలో నిలిచారు. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వీరిలో ఒక్కరిని ఎన్నుకుంటారా లేదా స్థానిక ఎమ్మెల్యేకు అవకాశం కల్పిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇక మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు పేరు కూడా వినిపిస్తోంది. ఎమ్మెల్యే పాయల్ చెంకర్ పేరు సైతం తెరమీదకి వస్తుం ది. ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం బరిలో ఉన్న అని చెప్తున్నారు.

**అరవింద్ ప్రెసిడెంట్ అవ్వాలి, బీఆర్ఎస్ ను టార్గెట్ చేయాలి**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు అవకాశం కలిపిస్తే విఆర్ఎస్ పార్టీతో పాటు కవితపై విరుచుకు పడే అవకాశం కనిపిస్తుంది. అందులో భాగంగా అరవిందుకు కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. కేంద్రమంత్రి బండి సంజయ్ అవకాశం కల్పించారు గతంలో. మరోసారి ఆయనకు అవకాశం ఇస్తారా లేదంటే కేంద్రంలో పదవి ఉందని తనను పక్కన పెడతారు అన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఈటెల రాజేందర్ పేరు ప్రస్తావిస్తున్నారు రాజకీయాల్లో సీనియర్గా ఉన్నారు కాబట్టి ఆయనకు కూడా అవకాశం కల్పించేందుకు అవకాశాలు ఎక్కువ. డీకే అరుణ పేరును తెరమీదికి వచ్చింది.

**డీకే అరుణ ప్రెసిడెంట్ అవ్వాలి రేవంత్ ను టార్గెట్ చేయాలి**

ఉమ్మడి మహబూబ్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేయాలంటే ఎంపీ డీకే అరుణకు అవకాశం కల్పిస్తే బిజెపికి కలిసి వస్తుందని నేతలు భావిస్తున్నారు దీనితో పార్టీ ప్రెసిడెంట్గా ఆమెకు అవకాశం కల్పించుతారా లేదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. కానీ తాను ఇప్పటికే పార్టీకి వైస్ ప్రెసిడెంట్ గా సేవలందించింది. పాయల్ శంకర్ సైతం ఎమ్మెల్యేగా ప్రజల మధ్య నిలిచారు. తనకు అవకాశం కల్పిస్తారా లేదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. రామచంద్రరావు సైతం బరిలో నిలిచినట్లుగా తెలుస్తోంది. గతంలో ఎమ్మెల్సీగా పార్టీ నుండి గెలుపొంది ప్రజలకు సేవలు అందించారు తాజాగా పార్టీ అధ్యక్షుడు పదవి అప్పగిస్తే తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేస్తానని మనసులో మాట బయటపెట్టారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

## మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి,మార్చ్25,(ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వ భూమి కబ్జాలకు గురికాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పుష్పలత అనారోగ్యంతో బాధపడుతుంది అని తెలుసుకొని మైనంపల్లి హనుమంతరావు వారు నివాసానికి వెళ్లారు. వారినీ పరామర్శించి వారికి కావలసిన సాయ సహకారాలను అందిస్తానని ట్రీట్మెంట్ చేపిస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంలో స్థానికులు డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని మైనంపల్లికి తెలపడంతో వెంటనే కలెక్టర్,సంబంధిత



రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వ భూమికి చుట్టూ ఫినిషింగ్ చేపించి కబ్జాదారుల నుంచి రక్షించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బికే శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్,రామచందర్, కొమురయ్య,ఫరీద్, సంతోష్ రాందాస్,లక్ష్మి,యాదగిరి, ఇస్తారి,మోహన్ రాజ్,సంపత్ గౌడ్,వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com